# గరిడి

అందరినీ ఆహ్లాదపరచటం ఈ కళ యొక్క ముఖ్యోద్దేశం. ఈ నృత్యానికి లయ "భేరీ" వాద్యం. పెద్ద కాలిరేకు అందెలు, గోనె పట్టాలను మోకాలివరకు కట్టుకొని గోనెపట్టాలపైన అందెలు మోకాలి వరకు తొడుక్కుంటారు. చేతిలో ఎర్రజండాలు పట్టుకుంటారు.

భేరీవాద్యం, అందెల శబ్దం కలసిపాడేపాటకు మంచి సంగీతాన్ని సమకూర్చుతాయి. భేరిలు వాయించేటప్పుడు విన్యాసాలు చేస్తూ ఉంటారు. ఆ విధంగా విన్యాసాలుచేయుటయే గరడి నృత్యం.

**ఈ నృత్యమునకు వాయిద్యాలు :**



భేరీలు - 2 తాషా - 1 అందెలు - ఒక్కొక్కరికి 6 లేక 8 ఉంటాయి.

బృందంలో 12 మంది నృత్యం చేసేవారు ఉంటారు. ఒకపాటగాడు ఉంటాడు. ఆడమనిషి నృత్యం చేస్తూ ఉంటుంది మరియు పాటకూడా పాడుతూ ఉంటుంది.

ఎక్కువగా ఈ నృత్యంలో భక్తిగీతాలు, జానపదగీతాలు పాడుతూ ఉంటారు. ఈ గరిడి నృత్య కళాకారులు తూర్పుగోదావరిజిల్లా అత్తలపూడి, రామచంద్రాపురం, ద్రాక్షారామం, మడుపల్లి గ్రామాలలో ఉన్నారు. ఈ కళాకారులు ఎక్కువగా హరిజన, మాదిగ కులస్థులు.

పండగలకు, దేవతా ఉత్సవాలకు యెక్కువగా ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. మిగిలిన రోజులలో ఈ కళాకారులు వ్యవసాయం, వ్యవసాయ కూలి వృత్తి చేసుకొనిబ్రతుకుతున్నారు.